

2 లో

## 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు




ఆదివారం 13 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08



# గర్భిణీలకు రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 12:**

శివ్వంపేట మండల కేంద్రంలో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. గర్భధారణ సమయంలో తల్లికి అవసరమైన పోషకాలు అందితే తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

మిగతా 2 లో

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

- గడ్డం ప్రసాద్ కుమార్ పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన
- జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి





**జహీరాబాద్, సెప్టెంబర్12 (ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ... అసెంబ్లీ స్పీకర్గా గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన సభ స్పీకర్ పదవికి అత్యంత గౌరవం, హోదా ఉంటుందని, అలాంటి ఉన్నత స్థానంలో ఉన్న దళితబిడ్డ పై వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం తాత మధు రాజకీయ సంస్కారానికి అడ్డం పడుతోందని నర్సింహా రెడ్డి మండిపడ్డారు.

మిగతా 2 లో

# గర్భిణీలకు రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# – న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన గర్భిణీలకు పోషకాహారాన్ని అందించడం అభినందనీయమని అన్నారు.రాజన్న ఫౌండేషన్ ద్వారా గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నామని నిర్వాహకులు తెలిపారు. గర్భిణీలకు అవసరమైన పోషకాహారంపై





అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన,,,,

అనంతరం శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు.స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై బాధ్యతాయుతంగా మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.నిరసన కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాధవరెడ్డి, సుధీర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళి గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, కమలాపూర్ సింగ్,గోమారం సర్పంచ్ ఆంజనేయులు,దొంతి ఉపసర్పంచ్ బానగారి శ్రీనివాస్, వివిధ మండలాల సర్పంచులు, ఉపసర్పంచులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## - సుమారు రూ.5 లక్షల విలువైన చెక్కులు

## పంపిణీ చేసిన టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి..

మొదటిపేజీ తరువాయి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను 14 మంది లబ్ధిదారులకు సుమారు రూ.5 లక్షల విలువైన చెక్కులను ఆమె అందజేశారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసాగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ముఖ్యంగా పేద కుటుంబాలకు వైద్య పరంగా అండగా నిలిచేందుకు అనేక చర్యలు చేపడుతోందన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, పార్టీ కార్యకర్తలు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి



రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడ మేనని అన్నారు. అధికారాన్ని కోల్పోయిన అక్కసుతోరాజ్యాంగ బద్ధ పదవులపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం ప్రజలు సహించరని హెచ్చరించారు. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాష్ట్ర శాసన సభ స్పీకర్గా అత్యున్నత స్థానంలో ఉండటాన్ని జీర్ణించుకో లేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్పీకర్ పైచేసిన వ్యాఖ్యలకు తాత మధు వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి రాములు, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, సర్పంచ్ లు బి.రవి, నరేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, మరియు సీనియర్ నాయకులు నర్సింహులు, దిలీప్ కుమార్, రాజు, సురేష్ 'హోతి బి',సుభాష్ రెడ్డి, దిడ్గి సురేష్, రాయిపల్లి డి సంజీవరెడ్డి, సంజీవ్, ఇమామ్ పటేల్, నాగరాజు, జగన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఆరోగ్య సేవలపై సమీక్ష ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శివ దయాల్

మెదక్ (ప్రజాజ్యోతి)

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రుల సమన్వయకర్త డీసీహెచ్ఎస్ డాక్టర్ శివ దయాల్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం తూప్రాన్ కమ్యూనిటీ







హెల్త్ సెంటర్‌ను డాక్టర్ శివ దయాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వ్యాక్సిన్ గది, ఆపరేషన్ థియేటర్, ఇన్‌పేషెంట్ వార్డు, ల్యాబొరేటరీ, ఫార్మసీ, కిచెన్ తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న సుమారు 50 మంది రోగులకు చికిత్స అందించినట్లు తెలిపారు. అలాగే 150 మంది రక్త నమూనాలను సేకరించి టీ-హబ్‌కు పంపించినట్లు వెల్లడించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, రోగులకు అందిస్తున్న ఆహారం, ఆసుపత్రి పరిశుభ్రత సంతృప్తికరంగా ఉన్నాయని డాక్టర్ శివ దయాల్ తెలిపారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా వ్యాధులను నియంత్రించడంతో పాటు వాటి వ్యాప్తిని నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నివారణకు పటిష్ట చర్యలు

## అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించి సకాలంలో చికిత్స అందించాలి

మెదక్ (ప్రజా జ్యోతి)

కుష్టువ్యాధి నివారణకు క్షేత్రస్థాయిలో పటిష్ట చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో లెప్రసీ నోడల్ అధికారులకు కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాంపిల్ సర్వే అసిస్టెంట్ టీం డాక్టర్ సంపత్ మాట్లాడుతూ.. జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సూపర్‌వైజరీ స్టాఫ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి, వైద్యుల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించి, తగిన





మందులు క్రమం తప్పకుండా వినియోగించేలా చూడాలని సూచించారు. సకాలంలో చికిత్స పొందితే కుష్టువ్యాధి పూర్తిగా నయం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం సంభవించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి డాక్టర్ హరీప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించామని తెలిపారు. గుర్తించిన వారిని క్షుణ్ణంగా పరిశీలించి, వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పీఎంఏసీ శంకర్‌రావు, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వెంకటేశ్వర్‌చారి, శ్రీనివాస్, సంతోష్‌తో పాటు వివిధ పీహెచ్‌సీలకు చెందిన లెప్రసీ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి..

- ముందస్తుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి..

- అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం - ఎస్సై సోమేశ్వరి

కొండాపూర్ ప్రజా జ్యోతి



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించి, అనుమతి పొందాలని ఎస్సై సోమేశ్వరి సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు తప్పక పాటించాలని ఆమె తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను జూశీశ్రీఱషవజూశీత్ష్మీశ్రీ.ంజూశీశ్రీఱషవ.స్త్రశీఙ.ఱఅ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎస్సై సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల వివరాలు తదితర అవసరమైన సమాచారాన్ని ముందుగానే నమోదు చేసి పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని, సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి అవసరమైన సహాయం అందిస్తారని ఎస్సై సోమేశ్వరి తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్

## - సీనియర్ నాయకుడు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్

మెదక్ (ప్రజాజ్యోతి)

కష్టాల్లో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ, ఆపద సమయంలో తనవంతు సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తూ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన కమ్మరి రమేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీనివాస్ గౌడ్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రమేష్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబానికి ఎదురైన విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం రమేష్ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

మెదక్ (ప్రజాజ్యోతి)

పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడ్డింగారి రాజు (25) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం పని ఉందాని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే రాత్రి సమయంలో శానాయిపల్లి గ్రామ శివారులోని రోడ్డుపై రాజు తలకు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని అటుగా వెళ్తున్న స్థానికులు గమనించారు.వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు సమాచారం. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



# మెదక్ పట్టణంలో ముందస్తుగా మొదలైన గణేష్ సంబరాలు

## - అంబరాన్నంటిన 'గణపతి బాప్పా మోరియా' నామస్మరణ

మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ పట్టణంలో వినాయక చవితి పండగ వాతావరణం రెండు రోజుల ముందుగానే సంతరించుకుంది. భక్తుల ఉత్సాహం, ఊరేగింపులతో









పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం ఇప్పటికే పట్టణంలోని వివిధ వీధులు, బస్తీలలో కర్ర పూజలు నిర్వహించి, భారీ వినాయక మండపాలు మరియు షెడ్లను సిద్ధం చేశారు.దూర ప్రాంతాల నుండి వినాయక విగ్రహాలను డప్పు వాయిద్యాలు, కోలాటాలు మరియు యువతల సందడి మధ్య పట్టణానికి తీసుకువచ్చారు. గణనాథుల ఆగమన వేడుకలను నిర్వాహకులు ఎంతో వైభవంగా నిర్వహించారు.





### శివాజీ సర్కిల్ వద్ద అంగరంగ వైభవం

మెదక్ పట్టణంలోని ప్రధాన కేంద్రమైన శివాజీ సర్కిల్ వద్ద ఎంతో ఆకర్షణీయమైన విద్యుత్ దీపకాంతులతో (లైటింగ్) భారీ ఏర్పాట్లు చేశారు. స్వాగత తోరణాలు, రంగురంగుల వెలుగుల నడుమ గణపతి ఆగమన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భరతనాట్యాలు, ఎలుగుబండ్ల నృత్యాలు మరియు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### వందకు పైగా మండపాల్లో పూజలందుకుకోనున్న గణపయ్యలు:

ఈ ఏడాది మెదక్ పట్టణంలో ఇంచుమించు 100కు పైగా కేంద్రాల్లో గణనాథులు పూజలు అందుకోనున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ( పిఓపి ) విగ్రహాలతో పాటు పర్యావరణ పరిరక్షణను చాటే మట్టి విగ్రహాలను కూడా పెద్ద ఎత్తున ప్రతిష్ఠిస్తున్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి గల్లీలో, ప్రతి బస్తీలో ప్రజలందరూ ఏకమై ఈ గణేష్ ఉత్సవాలను దిగ్విజయంగా జరుపుకోవడానికి ఉత్సాహంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

# నాస్తిపూర్ లో ఆడపిల్ల పుడితే ఊరంతా పండుగ

హత్నూర 11సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మండల పరిధిలో నస్తీపూర్ వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు ఆడపిల్ల పుడితే ఊరంతా పండుగ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా తల్లి పిల్లలకు నూతన వస్త్రాలు,పాపల పేర్ల మీద సుకన్య యోజన పథకం కింద 1000 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ ఆడపిల్ల అంటేనే సృష్టికే మూల కర్త అని అంటారు. అంతేగాకుండా ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అప్పుడే మహిళలకు గౌరవం పెరుగితేనే అందరికి అమ్మాయిలు దొరుకుతారు సకాలంలో పెళ్లిళ్లు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి సుజాతా, కోశాధికారి అక్షయ గ్రూప్ లీడర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్ లో కాంగ్రెస్ కార్యకర్తల రాస్తారోక్

## - బీఆర్ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు

## - దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు

## - బీఆర్ఎస్ అరాచకంపై దౌల్తాబాద్ లో కాంగ్రెస్ శ్రేణుల నిరసన







**హత్నూర 11సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ హత్నూర మండల్ దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అరాచకం గూండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమకు తామే నెట్టుకుని,పోలీసులపై దాడి చేసి, తిరిగి తామే బాధితులమన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దళిత వర్గాన్ని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, చర్యలను రాష్ట్ర ప్రజలంతా గమనించారని పేర్కొన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బీఆర్ఎస్ పార్టీ కుసంస్కారానికి,అనాగరిక చర్యలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జీర్ణించుకోలేకే బీఆర్ఎస్ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని, ఇందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ అక్కి

---

# మట్టి గణేష్ ను పూజిద్దాం

## - పర్యావరణాన్ని కాపాడుదాం- సిఐ శ్రీ. రంగ కృష్ణ

## - యస్.ఐ. శ్రీ. రంజితత్ కుమార్










**నర్సాపూర్ 11సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ పట్టణంలో శనివారం నాడు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ",రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సమీపిస్తున్న సందర్భంగా,పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సాపూర్ మండలానికి చెందిన గిరిదీపం ప్రైవేట్ హై స్కూల్ యొక్క సుమారు 125 మంది విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, మరియు కరస్పాండెంట్ శ్రీ.ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ. మోసిన్, గార్లు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. రంగ కృష్ణ, ఆధ్వర్యంలో పర్యావరణం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అనంతరం 101 చిన్న మట్టి గణేష్ విగ్రహాలు విద్యార్థులకు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్,ప్లాస్టిక్ మరియు పర్యావరణానికి హానికరమైన పదార్థాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడం తో పాటు పర్యావరణానికి నష్టం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణేష్ విగ్రహాలను ఉపయోగించి వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలని సూచించారు.

**మట్టి గణేష్ ను పూజిద్దాం**

పర్యావరణాన్ని కాపాడుదాం"అనే సందేశంతో విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువత లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెరగడమే కాక, సమాజంలో పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ప్రోత్సాహం లభిస్తుందని పోలీసులు తెలిపారు. నర్సాపూరల

## నల్లవాగు కాలువకు పూడికతీత.. రైతుల్లో చిగురించిన ఆశలు

**కల్హేర్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

నల్లవాగు ప్రాజెక్టు కాలువలో పేరుకుపోయిన పూడిక, తుంగను ఇంద్రానగర్ సర్పంచ్ సంగన్న ఆధ్వర్యంలో రైతులు ఎక్స్కవేటర్‌తో తొలగించారు. గత కొన్ని రోజులుగా సాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక నారాయణఖేడ్ ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు రైతులు పలుమార్లు వినతిపత్రాలు అందించడంతో పాటు ధర్నాలు చేపట్టినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.దీంతో రైతులే స్వయంగా ముందుకు వచ్చి కాలువలో పేరుకుపోయిన పూడిక, తుంగను పూర్తిగా తొలగించే పనులు చేపట్టారు. కాలువలో అడ్డంకులు తొలగడంతో నల్లవాగు ప్రాజెక్టు నీరు ఎలాంటి అంతరాయం లేకుండా ఇంద్రానగర్ చివరి ఆయకట్టు వరకు చేరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తమైంది.పూడికతీత పనుల సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు నర్సింలు, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు. పనులకు సహకరించిన అధికారులకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# సెర్ప్ సీసీ నిర్మల మృతి..

## మరో సీసీ సుమిత్రకు తీవ్ర గాయాలు

- విధి నిర్వహణకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం
- కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సెర్ప్ ఉద్యోగుల సంఘం నాయకులు శివకుమార్, వెంకట్ డిమాండ్

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

విధి నిర్వహణకు వెళ్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సెర్ప్ సీసీ నిర్మల మృతి చెందగా, మరో సీసీ సుమిత్ర తీవ్రంగా గాయపడిన విషాద ఘటన కొండాపూర్ మండలంలో చోటుచేసుకుంది. ఈ నెల 10న ఉదయం 10:12 గంటల సమయంలో మల్కాపూర్‌కిష్టయ్యగూడెం ఎల్లమ్మ గుడి సమీపంలోని యూటర్న్ వద్ద సుమిత్ర, నిర్మల ప్రయాణిస్తున్న ఆటోను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. కారు ఢీకొనడంతో ఆటో బోల్తా పడగా, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సెర్ప్ సీసీలు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సంగారెడ్డిలోని గోకుల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో సీసీ నిర్మలను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నల్లగండ్లలోని సిటిజన్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 11న రాత్రి 10:50 గంటలకు నిర్మల మృతి చెందారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి**

విధి నిర్వహణలో ఉండగా ప్రాణాలు కోల్పోయిన సీసీ నిర్మల కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సెర్ప్ ఉద్యోగులు కోరారు. ఆమె కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రమాదానికి కారణమైన కారు యజమాని, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత



కుటుంబానికి న్యాయం చేయాలని సెర్ప్ ఉద్యోగుల సంఘం నాయకులు శివకుమార్, వెంకట్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# సరదా కోసం ఏఐ ఫోటోలు.. సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే అంతే!

- ‘1980 లుక్’ పేరుతో ఫోటోలు పెడుతున్నారా? తస్మాత్ జాగ్రత్త!- మార్ఫింగ్ చేసి నగ్న వీడియోలు సృష్టించే ప్రమాదం..
- డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ సభ్యులు, బంధువులకు పంపిస్తామని బెదిరింపులు
..- కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి హెచ్చరిక

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న ‘1980 లుక్’ ఫోటోల మోజులో పడి సైబర్ నేరగాళ్లకు తామే అవకాశం కల్పించుకోవద్దని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి ప్రజలను హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్‌లలో సరదా కోసం ఏఐ యాప్‌లు, చాట్‌జీపీటీ వంటి సాధనాల ద్వారా ఫోటోలను మార్పులు చేసి పోస్ట్ చేయడం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉందన్నారు.

**సరదా ఫోటో.. సైబర్ నేరానికి ఆయుధం!**

ఏఐ సాంకేతికతను ఉపయోగించి సాధారణ ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా, నగ్నంగా చిత్రీకరించే అవకాశాలు ఉన్నాయని ఎస్సై తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఇలాంటి నకిలీ ఫోటోలు, వీడియోలను బాధితుల బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల వాట్సాప్ నంబర్లకు పంపిస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసే ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.డబ్బులు ఇవ్వకపోతే మీ కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు వీడియోలు పంపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో బాధితులు మరింత మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

**తాత్కాలిక సరదా కోసం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టొద్దు**

సోషల్ మీడియాలో ఏ ఫోటోను పడితే ఆ ఫోటోను అప్‌లోడ్ చేయవద్దని, ముఖ్యంగా వ్యక్తిగత ఫోటోలను తెలియని ఏఐ యాప్‌లు, వెబ్‌సైట్లు, ఎడిటింగ్ యాప్‌లలో అప్‌లోడ్ చేసే ముందు వాటి విశ్వసనీయత, గోప్యతా నిబంధనలను పరిశీలించాలని ఎస్సై సూచించారు.తాత్కాలిక సరదా, సంతోషం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దు. మన చేతులతో మనమే సైబర్ నేరగాళ్లకు ఫోటోలు అందించవద్దు” అని ఆమె హెచ్చరించారు.అనుమానాస్పద యాప్‌లను తొలగించడంతో పాటు, సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగులను కట్టుదిట్టం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా మార్ఫింగ్ ఫోటోలు, నగ్న వీడియోల పేరుతో బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లకు డబ్బులు చెల్లించకుండా, ఆధారాలను



భద్రపరచుకుని పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్సై సోమేశ్వరి సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ఏఐ సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఆమె కోరారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టులో
# 3వ జాతీయ లోక్ అదాలత్ ఘనంగా ప్రారంభం







**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో 3వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి జి. భవాని చంద్ర ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి జి. భవాని చంద్ర మాట్లాడుతు, కక్షిదారులు తమ వివాదాలను పరస్పర అంగీకారంతో సత్వరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కె. జయంతి మాట్లాడుతూ, సత్వర న్యాయం అందించడంలో లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాజీ పడదగిన వివాదాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రజలకు సత్వర న్యాయం చేకూర్చడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిష్కరించబడిన కేసుల కక్షిదారులకు జడ్జి జి. భవాని చంద్ర అవార్డులను అందజేశారు.

**పరిష్కరించబడిన కేసుల వివరాలు**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3,625 కేసులు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు: 3,050 సివిల్ కేసులు: 24 మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు: 15 (రూ. 1,56,85,000/- పరిహారం) బ్యాంకు రికవరీ కేసులు: 230 (రూ. 27,70,216/-) సైబర్ క్రైమ్ కేసులు: 70 (రూ. 3,37,606/-) ఎలక్ట్రిసిటీ కేసులు: 236 ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా జడ్జి కె. జయంతి, 3వ అదనపు జిల్లా జడ్జి డి. మాధవి కృష్ణ, 4వ అదనపు జిల్లా జడ్జి సతీష్ కుమార్, జిల్లా న్యాయ సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి డి.వి.ఆర్. తేజు కార్తీక్, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. ధనలక్ష్మి, ప్రత్యేక మొబైల్ కోర్టు జడ్జి టి. దుర్గా రాణి, ప్రత్యేక ఎక్సైజ్ కోర్టు జడ్జి అమిసి జాజియాన్ పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. సంజీవ రెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ జి. ప్రభు ధాన్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య, ఆందోల్ ఆర్డీఓ రాజుతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు మరియు బ్యాంకు అధికారులు హాజరయ్యారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### - సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్

### - సంగారెడ్డి, ఆదేశాలు.లి సీ ఐ. వెంకటరెడ్డి

**కల్హేర్ .సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి తెలిపినారు. గణేష్ మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో ముందస్తు సమాచారం నమోదు చేయాలని తెలిపారు. మండపం ఏర్పాటు, నిమజ్జనం ప్రదేశం, తేదీ, సమయం, మార్గం తదితర వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే రోడ్లు, కాలిబాటలపై మండపాలు ఏర్పాటు చేయరాదని, పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భారీ విగ్రహాల విషయంలో పరిమితులు పాటించాలని కోరారు. విద్యుత్ శాఖ అనుమతితో సురక్షితంగా విద్యుత్ ఏర్పాట్లు చేసుకోవాలని, షార్ట్‌సర్క్యూట్‌కు అవకాశం లేకుండా మండపాలను నిర్మించాలన్నారు. మైకులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, అధిక శబ్దం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, ప్రార్థనా మందిరాల సమీపంలో అధిక శబ్దం చేయరాదన్నారు. ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతీసే పాటలు, వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. రాత్రివేళ మండపాల వద్ద 23 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీసుల తనిఖీలకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. టపాకాయలు, మందుగుండు సామగ్రి, మత్తు పదార్థాలు, జూదం , లక్కీ డ్రాలు, బలవంతపు చందాలకు తావివ్వరాదన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇసుక



బస్తాలు, నీటి డ్రమ్ములు, అత్యవసర లైట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జల్లా ఎస్పీ. సమీప పోలీస్ స్టేషన్కు వెంటనే తెలపాలని తెలిపారు.

## పిల్లల పేరుతో మొక్కలు పచ్చని భవిష్యత్తుకు బాటలు

**మునిపల్లి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

మన అల్లాపూర్ గ్రామంలో ఒక మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఆడపిల్ల అయినా. మగపిల్లవాడు అయిన . ప్రతి చిన్నారి పేరుతో ఒక మొక్కను నాటడం జరిగింది. సుమారు 25 రకాల పండ్ల మొక్కలను గ్రామంలో నాటుతూ, పిల్లలతో పాటు మొక్కలను కూడా పెంచే అందమైన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పిల్లల పేరుతో నాటిన మొక్కడ వారి ఎదుగుదలకు గుర్తుగా నిలుస్తుంది. రేపటి తరానికి నీడను, పండ్లను, స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. ఇది కేవలం మొక్కలు నాటే కార్యక్రమం కాదు. మన అల్లాపూర్ భవిష్యత్తును పచ్చగా తీర్చిదిద్దే సంకల్పం. ఒక్కో బిడ్డ పేరుతో ఒక్కో మొక్కమన అల్లాపూర్‌లో పచ్చని అడుగులు.



# వ్యాధుల నివారణకు బ్లీచింగ్ తప్పనిసరి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి:**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బ్లీచింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పారిశుద్ధ్య అధికారి శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి ఆదేశాల మేరకు శనివారం మున్సిపాలిటీలోని ఆయా వార్డులల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమలు, బ్యాక్టీరియా కారణంగా వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున బ్లీచింగ్ పౌడర్‌ను చల్లుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.






# సప్త భజన కార్యక్రమం

## శ్రీ శ్రీ శ్రీ జీవన్ముక్త కాశీనాథ్ మహారాజ్ సంస్థానం ఆధ్వర్యంలో

## శ్రావణమాసాన్ని పురస్కరించుకొని

## గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న సప్త భజన కార్యక్రమం.







**మునిపల్లి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

శ్రావణం ముగింపు సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పి ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ తాజా మాజీ జడ్ పి టి సి మీనాక్షి సాయికుమార్ స్థానిక మండల నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విట్టలేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ స్వామి వారిని వేడుకోనైనదని వారన్నారు . కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, మంతుర్ శశి కుమార్ అంతారం సంగ్రామ్ పటేల్ సర్పంచులు మల్ల రెడ్డి పేట రాజు మల్లికార్జున పల్లి మల్లేశం గొర్రె గట్టు సంగమేశ్వర్ మాజీ సర్పంచులు, అంతారం శంకర్ గోపులారం బాగన్న పార్టీ నాయకులు, కుతుబుద్దీన్ మునిపల్లి భద్రప్ప దత్తు ముదిరాజ్ అంతారం విట్టల్ కిస్మత్ విశ్వనాథం అంతారం విట్టల్ రెడ్డి బోయిని రాజు మేతరి నవీన్ గొర్రె గట్టు రవి కుమ్మరి దత్తు ఇబ్రహీంపూర్ మహేష్ ఆలయ కమిటీ పెద్దలు కార్యకర్తలు మరియు దీ=ా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నందికంది స్టార్ కేమ్ కంపెనీలో విషాదం.. విధి నిర్వహణలో గుండెపోటుతో కార్మికుడు మృతి

## - సదాశివపేట సమీపంలో ప్రమాదం.. 47 ఏళ్ల ప్రకాష్ మృతి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పరిధిలోని నందికంది వద్ద గల స్టార్ కేమ్ కంపెనీలో విషాదం చోటుచేసుకుంది. కంపెనీలో విధి నిర్వహణలో ఉన్న ఓ కార్మికుడు హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... నందికంది గ్రామానికి చెందిన ప్రకాష్ (47) ప్రతిరోజులాగే నందికంది స్టార్ కేమ్ పరిశ్రమలో విధులకు హాజరయ్యాడు. విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనకు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. గమనించిన తోటి కార్మికులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించే యత్నం చేసినప్పటికీ, మార్గమధ్యలోనే ప్రకాష్ కన్నుమూశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రకాష్ మృతితో నందికంది గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలని కార్మికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.